ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 17 డిసెంబరు, 2025 | పేజీలు :06

## ఓటు హక్కు వినియోగించుకోవాలి




### ఉపాధి హామీని నిర్వీర్యం చేసే దిశగా

# కేంద్రం అడుగులు



మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్

20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ చైర్ పర్సన్ గా కేంద్రం లోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

తరువాయి 2లో



## పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

### ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/బోధన్: మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చెత్త సేకరణ ఆటోలోనే బోధన్ పట్టణ ప్రజలు చెత్తను వేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

తరువాయి 2లో

## ఎన్నికలకు భారీ పోలీసు బందోబస్తు



ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లాలో బుధవారం జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మూడవ విడతకి సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి,ఎండపల్లి, గొల్లపల్లి,పెగడపల్లి,వెల్గటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 45 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ తో మొత్తం 853 మంది పోలీస అధికారులు, సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు ,సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని,అలాగే సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు.ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంసిసి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

## సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



ఎస్పి మహేష్ బి. గితే

ప్రజాపక్షం/ముస్తాబాద్ : మూడో విడత పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా,ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్,ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భంగా ముస్తాబద్ ,పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్: 33 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), క్విక్ రియాక్షన్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.

**ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

## వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన

**ప్రజాపక్షం/వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో మట్లాడి, వారికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అలాగే ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17న తేదిన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీలేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## విటిసిలో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు. సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముం దుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని,అనుక్ష ణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ విటిసి లో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటి స్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని, గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలన్నారు. ఎస్కోటూజియం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శం కర్, తనిఖీ బృందం సభ్యులు వి.వి.మధుకర్, వి.వెంకటరాజు, మేనేజర్ సుజీత్, డి వై ఎస్ఇ ఎ.శ్రీనివాస్, శిక్షకులు వీరన్న, ఎన్. సాంబయ్య,ఇతరఅధికారులు,ఉద్యోగులుపాల్గొన్నారు.

## పలు సమస్యలపై మాజీ గవర్నర్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం సెంటనరీ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు దోంతుల సురేష్ మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు నీ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించినారు అనంతరం మంథని నియోజకవర్గంలోని గతంలో రాజస్థాన్ మాజీ రాజ్యసభ సభ్యుడు అట్కిన్సన్ ఎంపీ లాడ్స్ నుండి రామగిరి కిల అభివృద్ధికి మంజూరు చేసిన విషయం గుర్తు చేస్తూ అదే విధంగా విద్యాసాగర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం పాదయాత్ర నిర్వహించిన వారిలో పాదయాత్ర కోసం అప్పటి జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య తో పాదయాత్ర విజయవంతం కోసం అహర్నిశలు పార్టీ కోసం కష్టపడడం జరిగిందని విద్యాసాగర్ రావు కూడా గుర్తు చేసుకున్నారు అనంతరం ఇక్కడి స్థానిక సమస్యల గురించి ములుమూరి శ్రీనివాస్ అనేక విషయాలు వారికి చెబుతూ సింగరేణిలో అనేకమంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నప్పటికీ వారికి మినిమం వేతనం సింగరేణి ఇవ్వడం లేదని ఇక్కడ జేఎన్టీయూ కళాశాల ఉన్నప్పటికీ విద్యార్థులకు సరైన బోధన సిబ్బంది అడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులో లేకపోవడం ఉన్నాయని ఇక్కడి ఈ ప్రాంతంపై సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు ఇక్కడ ఖర్చు చేయకుండా వేరే నియోజకవర్గంలో వినియోగిఈస్తున్నారు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని శ్రీనివాస్ తెలిపారు.

## రూ.51,016 ఎల్లమ్మ ఆలయానికి విరాళం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున ఎల్లమ్మ ఆలయానికి ఆర్టేక్ స్టూడియోస్ ముంబై ప్రొడ్యూసర్ 51,016 రూపాయలను గ్రామానికి చెందిన బీసావెని సురేష్ తండ్రి ఓదెలు ద్వారా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్ పెరుమండ్ల రాజయ్య, వైస్ ప్రెసిడెంట్ బొడిగె రాజేశం, గౌడ సంఘం సభ్యులు పెరుమండ్ల కనకయ్య, మహేష్, లక్ష్మయ్య, మల్లేశం, శేఖర్, రామ్మూర్తి లు ఉన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్‌పై అవగాహన కల్పించాలి

## ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లాలోని ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన *ఫెర్టిలైజర్ యాప్*పై జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో ఈ నెల 19 వ తేదీన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ యాప్ ఉన్న ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్ తో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందన్నారు. జిల్లాలో 202526 ఆర్థిక సంవత్సరానికి 6 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యమని తెలిపారు. ప్రతి పీఏసీఎస్ వారికి 125 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు వంద ఎకరాలు, ఏఓలకు 20 ఎకరాలు, ఏఈవోలకు 10 ఎకరాల చొప్పున లక్ష్యం నిర్ణయించామని వివరించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో ఉందని, జిల్లాకు సమీపంలోనే ఉందని, పంట ఉత్పత్తుల విక్రయానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

## ఓటమి చెందిన వార్డ్ మెంబర్ కుటుంబ సభ్యుల దాడి



**ప్రజాపక్షం/ శంకరపట్నం:** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓటమి చెందిన వార్డ్ మెంబర్ కుటుంబ సభ్యులు దాడి చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాసరి మొగిలయ్య కుటుంబ సభ్యులైన పద్మ, ఆమె కూతురు దాసరి ప్రియాంక (బాలింత) పై 8వ వార్డ్ మెంబర్ ఓటమి చెందిన కమరున్నీసా కుటుంబ సభ్యులు బాలింత అని చూడకుండా మొగిలయ్య ఇంటి మీదకు మూకుమ్మడిగా వచ్చి కుటుంబ సభ్యులపై దాడి చేశారని వారు విలపించారు. ఈ ఘటనలో దాసరి పద్మ, ప్రియాంకకు గాయాలు కాగా స్థానికులు 108 కు సమాచారం అందిచడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ ఖాజా కలీలుల్లా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ హాస్పటల్ తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ ఒక్క పథకం తీసుకురాకపోగా ఉన్న పథకాలను తొలగిస్తోందని అన్నారు. పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ కనీసం కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని విమర్శించారు. పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని, ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పిట్టల రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, మేకల నర్సయ్య, రమణా రెడ్డి, సుదర్శన్, మేరాజ్, మాసుం ఖాన్, తోట అంజయ్య, బషీర్, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్, అష్రఫ్, బత్తుల రాజ్ కుమార్, బషీర్, భారీ, సాయిరాం, ఉప్పరి అజయ్, యోనా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంగణంలో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చెత్త సేకరణ ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ లు చెత్త సేకరణ ఆటోలకు పూజ నిర్వహించి ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలోని వార్డులలో ప్రతిరోజు చెత్తను సేకరించడానికి చెత్త సేకరణ ఆటోలు వస్తాయని, చెత్తను చెత్త సేకరణ ఆటోలోనే వేసి బోధన్ పట్టణం పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజలు ఇంటి పన్నులు , నీటి కుళాయి పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. టాక్సలు సకాలంలో చెల్లిస్తే పారిశుధ్య కార్మికులకు వేతనాలు సకాలంలో అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే బోధన్ పట్టణ మున్సిపల్ కార్యాలయం నూతన భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆనంపల్లి ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు పాషా మోహినోద్దీన్, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, దూప్ సింగ్, నాయకులు ఇంద్రకరణ్, దాము, నరేందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రమోద్, సాయి కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 4వ వార్డ్ మెంబర్‌కు ఘన సన్మానం

ప్రజాపక్షం /మల్లాపూర్ : ఇటీవలే జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్ గా ఎన్నికైన ముత్యాల గంగా రాజంను పలువురు నాయకులు మంగళవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. 80 పైచిలుకు ఓట్లతో గెలుపొందడం సంతోష్యాయకమని అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం శరత్, నవీన్ లక్ష్మి రెడ్డి, సంతోష్,తదితరులు ఉన్నారు.

## దోనూర్ సర్పంచ్‌కు ఏఎంసి చైర్ పర్సన్ సన్మానం

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలంలోని దోనూర్ గ్రామ సర్పంచ్ దాసరి పురుషోత్తంను మంగళవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ సన్మానించారు.విద్యావంతుడైన దాసరి పురుషోత్తంను దోనూర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏఎంసి చైర్ పర్సన్ లావణ్య లక్ష్మణ్ లు శాలువతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## చీరలు పంచితే ఓట్లు పడేనా...?

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న ఓ పార్టీ

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:మండల కేంద్రంలో ఓ పార్టీకి చెందిన అభ్యర్థి పంచాయతీ ఎన్నికల్లో చీరలు పంచడం చర్చనీయ అంశంగా మారింది. ఏ విధంగా అయిన సరే సర్పంచ్ పదవీ పొందాలనే ఉద్దేశ్యంతో పలు రకాలుగా ఎత్తుగడలు వేస్తూ ఓటర్లను ఆకర్షించేలా చేశారు. మద్యం, డబ్బులు పంచడం ఒక రకం అయితే మహిళల ఓట్లు రాబాట్టడానికి ఓ అభ్యర్థి చీరలు పంపిణీ చేయడంపై ప్రత్యర్థులు మండిపడుతున్నారు. చీరలు పంచిన మహిళల ఓట్లు పడేనా అని ప్రజలు, ప్రత్యర్థులు గుసగుసలాడుతున్నారు. ఇది ఇలా ఉండగా అదే చీరలు కొంత మంది మగవాళ్లకు ఇవ్వడం విడ్డూరంగా మారింది.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత



ప్రజాపక్షం/కరీంనగర్: 17 నుండి 25వ తేదీ వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజరగనున్న రాష్ట్రస్థాయి అండర్14 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పి.కేధార్ నాథ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత రావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్ జిల్లా, అలుగునూర్ లో జరిగిన అండర్14 జిల్లాస్థాయి పోటీలలో కేధార్ నాథ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా।। ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్, యస్.రాజు లు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో ఈనెల 17 బుధవారం జరుగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికల కోసం మంగళవారం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ధర్మపురి మండలంలోని 25 గ్రామ పంచాయితీ లకు మూడు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా 22 గ్రామ పంచాయితీ లలో ఎన్నికలను ప్రశాంతంగా,అధిక శాతం పోలింగ్ జరిగేలా చూడాలని భావించిన అధికారులు ఎన్నికల సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నేడు జరిగే పంచాయతీ ఎన్నికల్లో 22 సర్పంచ్ స్థానాలకు 88 మంది అభ్యర్థులు,159 వార్డు స్థానాలకు 409 మంది పోటీ పడుతున్నారు. మండలంలో 8 రూట్ల పరిధిలో నలుగురు జోనల్ అధికారులను నియమించారు. మొత్తం పోలింగ్ కేంద్రాలకు 30 మంది రిటర్నింగ్ అధికారులు,264 మంది ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు,360 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, నలుగురు టీవోటీలు,అదనంగా 50 మంది ఇతర సిబ్బందిని నియమించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రితో తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాలలో బయలుదేరి వెళ్లారు. పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంట గంట వరకూ జరుగనుంది.మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుపనున్నారు.ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రమేష్,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజగౌడ్ సందర్శించి ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మదుసూధన్, జిల్లా పంచాయితీ అధికారి రేవంత్, జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఇంచార్జ్ ఎంపీడీవో నరేష్, డీఈవో రాము, ధర్మపురి మున్సిపల్ కమీషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు,తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, రాయికల్ ఎంపీడీవో చిరంజీవి, జూనియర్ అసిస్టెంట్ మహేష్ టీవోటీలు బోగ శివప్రసాద్, చల్ల జనార్ధన్, బక్కశెట్టి రవీందర్, సూపరింటెండెంట్ రాణి, సీనియర్ అసిస్టెంట్ అజయ్ కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పల్టీలు కొడుతున్నాయి.. అధికారులు మీకు బాధ్యత లేదా..?

ప్రజాపక్షం/ మల్లాపూర్ : ఇసుక అక్రమ రవాణా చేసే వ్యాపారులకు గాని, దానిని ప్రోత్సహించే అధికారులకు గాని అక్రమ ఇసుక దందా ఓ వరం లా మారింది. మండలంలోని గోదావరి తీరాన ఉన్న గ్రామం నుండి మంగళవారం ఇసుకను అక్రమంగా తరిస్తుండగా మండల కేంద్రంలో గ్రామాన్ని ఆనుకొని ఉన్న ఎల్లమ్మ చెరువు ప్రాంతంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లి ఇసుక ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఇలా నిత్యం ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా నడుపుతూ ప్రమాదాలు చేస్తున్న అధికారులు మాత్రం తమకు బాధ్యత లేదు అనే విధంగానే ప్రవర్తిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తూ గత పది రోజుల కాలంలోనే తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు బోల్తా కొట్టడం చూచి చూడనట్టుగా వ్యవహరించడం చూస్తే వారి పనితీరు అర్థం అవుతుంది. ఇసుక ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసి అధికారులు మండలంలో లేకపోయారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే తప్ప అధికారుల్లో చలనం రాదేమో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా మద్యం మత్తులో వాహనాలు నడిపే వ్యక్తుల పట్ల దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐడిబిఐ బ్యాంకు భారీ విరాళం



ప్రజాపక్షం/కరీంనగర్: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా।। భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఐడిబిఐ బ్యాంకు రూ.74,08,700 ల భారీ విరాళం సీఎస్ఆర్ కింద అందచేశారు. ఈ విరాళం నూతనంగా నిర్మిస్తున్న రెటీనా డిపార్ట్ మెంట్ లో మాడ్యులర్ 3 ఆపరేషన్ థియేటర్లకు మరియు అశోక్ లేల్యాండ్ బస్ కోసం ఈ డబ్బును విరాళంగా అందచేశారు. ఆ డబ్బును ఆ కార్యక్రమానికి ఖర్చుచేస్తామని కంటి ఆసుపత్రి లో క్యాట్రాక్ట్ ఆపరేషన్లతో పాటు గ్లకోమా, మెల్లకన్ను మరియు రెటీనా వంటివి కరీంనగర్ లో అందుబాటులో లేని సేవలు మన ఆసుపత్రిలో లభ్యంమవుతాయని, ప్రతి గురువారం ఎవరు వచ్చినా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని (తెల్ల రేషన్ కార్డు మరియు 50 ఇయర్స్ వయసు తప్పనిసరి), రెటీనా డిపార్టుమెంటు సుమారుగా 5 కోట్ల బడ్జెట్ తో ప్రారంభిస్తున్నామని ఈ సేవ కేవలం హైదరాబాద్ లో మాత్రమే అందుబాటులో ఉందని ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తితెలిపారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హోల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ టి.మురళీధర్ రావు,ముక్కశరత్‌కృష్ణ,మ్యాదం శివకాంత్ పాల్గొన్నా రు.

## శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో జేన్ ఆస్టిన్ 250వ జయంతి



ప్రజాపక్షం/కరీంనగర్: శాతవాహన విశ్వ విద్యాలయ ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల విభాగంలో ఆంగ్ల రచయిత్రి జేన్ ఆస్టిన్ 250వ జయంతిని జరుపుకుంటూ సభాధ్యక్షత వహించిన విభాగాధిపతి డా।। విజయ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతిభావంతుల కుటుంబంలో పుట్టి నవలా సాహిత్యంలో విశేషంగా కృషి చేశారని, కుటుంబ వ్యవస్థ గురించి విరివిగా రాసారని తన నవలలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ రచన వ్యాసాంగమంతా మధ్యతరగతి ప్రజల గురించి రాశారని మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు వివాహంతో జీవితంలో ఎదురయ్యే పరిస్థితుల గురించి, మానవతా విలువల గురించి రాశారని తన ప్రైడ్ అండ్ ప్రెజుడస్ (ఆహం అసూయ) నవల ఇంటర్మీడియట్ లోనే చదివాననీ, తన రచనలు, ఉత్తరాలు ఎన్నో విలువలను నేర్పుతాయని విద్యార్థులు ఇలాంటి రచయితల జీవితాలను అధ్యయనం చేసి భావితరానికి పునాదులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగ అధ్యాపకులు డా।। ప్రదీప్ రాజ్, హరికృష్ణ, డా।। జోస్నా, ఆంగ్ల పిజి విభాగ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎటు చూసినా అక్రమంగా మట్టి తవ్వకాలే



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని సాతారం గ్రామానికి ఆనుకుని ఉన్న చెరువును ఓ మట్టి వ్యాపారి కొల్లగొడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి యథేచ్చగా తరలిస్తున్నారు. నిత్యం జెసిబి సహాయంతో చెరువును ఎటు చూసినా గుంతలు గుంతలు గా తవ్వుతూ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. అధికారులకు తెలిసిన శర మామూలే అనే విధంగా నిర్వాహకులు వ్యవహరిస్తూ పట్టుకుంటే జరిమానాలే కదా అంటూ ఎద్దేవగ మాట్లాడుకుంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకోకపోవడంతో మట్టి దందా వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇలా ఇష్టారీతిన చెరువులను తవ్వుతూ గుంతలు చేస్తుండడంతో ప్రమాదాలు జరిగే సందర్భాలు కూడా ఉంటాయని పలువురు గ్రామస్తులు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఏమైనా అధికారులు ఇలాంటి అక్రమ దందాలపై చర్యలు తీసుకోవాలని పలువురు యువకులు కోరుతున్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి నూతన సర్పంచ్ చొరవ

ప్రమాణ స్వీకారానికి ముందే అభివృద్ధి పనులు షురూ



ప్రజాపక్షం/ముత్తారం : సర్పంచ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను ప్రమాణ స్వీకారం చేయకముందే హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి భర్త సదానందం ను గ్రామస్తులు శభాష్ సర్పంచ్ అని తనను అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించుకున్న గ్రా మ స్తులచే శభాష్ అనిపిం చుకు ంటున్నారు.ఇండ్ల ముత్తారం మండలం సీతంపేట గ్రామ నూతన సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి, సదానందం ప్రమాణ స్వీకారం కంటే ముందే గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామంలో నెలకొన్న రోడ్లు, పారిశుధ్య సమస్యలను గుర్తించిన ఆమె, ఎన్నికైన వెంటనే వాటి పరిష్కారానికి తక్షణమే పనులు ప్రారంభించారు. నూతన సర్పంచ్ దంపతుల చొరవను, కార్యాచరణను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## మంత్రిని కలిసిన అడవి శ్రీరాంపూర్ నూతన పాలకవర్గం



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల లోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా సర్పంచిగా అలాగే వార్డు సభ్యులుగా గెలిచిన గ్రామపంచాయతీ పాలకవర్గం మంగళవారం ఉదయం హైదరాబాద్ కి బయలుదేరి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా నూతనంగా ఎన్నుకోబడిన అడవి శ్రీరాంపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని అత్యధిక (1078) మెజార్టీ సాధించినందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ నాయకులకు ,కార్యకర్తలకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా అభినందనలు తెలియజేసి గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజల మన్ననలను, ఆశీస్సులను పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతలను పూడ్చిన నూతన సర్పంచ్



ప్రజాపక్షం/లోకేశ్వరం:లోకేశ్వరం మండలం లోని నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్ప శ్రీవేద ప్రణీత్ రెడ్డి బాగాపూర్ నుండి బాగాపూర్ ఎక్స్ రోడ్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం మొరం పోయించి గుంతలను పూడ్చారు.గుంతలు పూడ్చడంతో గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం

ప్రజాపక్షం/లోకేశ్వరం:లోకేశ్వరం మండలం లోని కాంగ్రెస్ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డిని నారాయణరావు పటేల్ నూతనంగా గెలుపొందిన సర్పంచులు శ్యామల ముత్త గౌడ్,భుజంగరావు పటేల్,కపిల్ లక్ష్మీ నరసయ్య, రాజు ప్రసన్న,వినోద్,లలిత భోజన్న లకు ఘనంగా సత్కారం చేసి అభినందనలు తెలిపారు. అలాగే అభినందనలు తెలుపుతూ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి నర్సారెడ్డి ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునిక యుగంలో రోబోటిక్స్ పరిజ్ఞానం అవసరం




ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :ఆధునిక సాంకేతిక యుగంలో రోబోటిక్స్ పరిజ్ఞానం అన్ని రంగాలలో విస్తరిస్తున్నందున విద్యార్థులు ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి అన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రోబోటిక్స్ పై నిర్వహించిన ప్రత్యేక వర్క్ షాప్ లో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సోహమ్ అకాడమీ ప్రతినిధి సంతోష్ హాజరై విద్యార్థులకు రోబోటిక్స్ సాంకేతికతపై ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత స్వయంగా రోబోటిక్స్ లోని మౌలికాంశాలపై ప్రయోగాలు చేయించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్ అనేవి ఆధునిక కాలంలో విప్లవాత్మక మార్పులని, విద్యార్థులు ఈ రంగాలలో పరిజ్ఞానంతో పాటు ప్రత్యేక నైపుణ్యాలు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం వర్క్ షాప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డి. జనార్దన్, అధ్యాపకులు బి. రోజ్ మేరీ, డాక్టర్ వి. దేవేందర్, బి. వెంకటేశం, ఆర్. కృష్ణవేణి, శాంభవి పాల్గొన్నారు.

# 80 స్థానాలు గెలిచామనడం అబద్ధం

ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు

ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్:గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ,సమర్థతకు స్పష్టమైన నిదర్శనంగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు.మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించి ఆయన ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు.మొదటి,రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గంలోని మొత్తం 128 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 60 మంది సర్పంచులు,19 మంది స్వతంత్రులు విజయం సాధించారని శ్రీహరిరావు వెల్లడించారు.మిగిలిన 49 స్థానాల్లో బిఆర్ఎస్,బిజెపి బలపరిచిన సర్పంచులు ఎంతమంది ఉన్నారో ఆయా పార్టీలే వాస్తవాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అబద్ధపు మాటలకు అలవాటుపడ్డ బిజెపిఎల్‌పినేత,ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి 80 స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.రెండు లక్షల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వర్ రెడ్డి సండే ఎమ్మెల్యే నుండి మంత్రి ఎమ్మెల్యేగా ప్రమోషన్ పొందారని,ఇప్పటికైనా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని ఆయన హితవు పలికారు.ఈ సమావేశంలో నిర్మల్ ,సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్‌రెడ్డి,అబ్దుల్ హాది,సర్పంచులు అక్షర,సారంగాపూర్ సర్పంచ్ భూమన్న,నర్సాపూర్ సర్పంచ్ ఇంద్రకరణ్ రెడ్డి,చించోలి సర్పంచ్ సాయన్న,పాక్ పట్ల సర్పంచ్ రమేష్ రెడ్డితో పాటు మరో 22 మంది సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిపిలు,మాజీ జెడ్‌పిటిసిలు,వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే బిఆర్ఎస్ శ్రేణులపై దాడులు

ప్రజాపక్షం/దహెగాం:సర్పంచ్ ఎ న్నికల్లో తమ బలపరిచిన అభ్యర్థుల గెలుపును తట్టుకోలేక బిజెపి, కాం గ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపి ంచారు. దహెగాం మండలంలో సర్పంచ్ ఎన్నికల ఫలితా ల అనంతరం శాంతియుతంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న తమ నాయకులు, కార్యకర్తలపై దాడులు చే యడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని మండిపడ్డారు. ఓటమి భయంతో ప్రత్యర్థి పార్టీల నాయకులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. దాడులు, బెదిరింపులతో ప్రజల తీర్పును మార్చలేరని, ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ లక్ష్యం



ప్రజాపక్షం / శ్రీరాంపూర్:రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ ప్రధాన లక్ష్యమని ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్, జీఎం చిట్టా వెంకటరమణ, బెల్లంపల్లి రీజియన్ జీఎం రఘు కుమార్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ లోని ఉపరితల గనిలో మంగళవారం జరిగిన 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఏరియా మొత్తం బొగ్గు ఉత్పత్తిలో సుమారు 54 శాతం శ్రీరాంపూర్ ఉపరితల గని అందిస్తోందని తెలిపారు. ఉత్పత్తిని సాధిస్తూ రక్షణ ప్రమాణాలను పాటించడం సంస్థకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులకు హాజరయ్యే సమయంలో ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇన్ మస్టర్ సమయానికి ముందే గనిని చేరుకొని పనిని ఆరంభించాలని కోరారు. పనిలో ఎలాంటి తొందరపాటు ఉండకూడదని, ఉపరితల గనిలో షావెల్స్, డంపర్స్ వంటి భారీ యంత్రాలు నడిపే సమయంలో ఎస్ఓపిల ప్రకారం రక్షణ పద్ధతులను కఠినంగా పాటించాలని హెచ్చరించారు. గనిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు సిపిఆర్ చేసిన విధానం, కమ్యూనికేషన్ సెల్ కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎన్ సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ప్రాజెక్ట్ అధికారి చిప్ప వెంకటేశ్వర్లు, రక్షణాధికారి విజయ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, రక్షణ పక్షోత్సవ ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నర్సింగ్ రావు, భాస్కర్ రావు, డాక్టర్ మనీషా, సాంబయ్య, వెంకట్ రామ్, సత్య కిరణ్, రక్షణాధికారి శ్రీధర్, సంక్షేమ అధికారి ఓంకార్ బాబు, పిట్ కార్యదర్శి లచ్చన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్



ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజయ దివస్ ను అత్యంత ఘనంగా నిర్వహించారు.1971 () యుద్ధంలో భారత సాయుధ దళాలు సాధించిన చారిత్రక విజయాన్ని స్మరించుకుంటూ,దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రఘునాథ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,విజయ్ దివస్ భారత దేశ గర్వకారణమని,సైనికుల అపార ధైర్యసాహసాలు,త్యాగస్ఫూర్తి ప్రతి భారతీయుడికి శాశ్వత ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.విద్యార్థులు దేశభక్తి,కర్తవ్యబద్ధత,క్రమశిక్షణ వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.పవన్ పాండే,డా.భీమారావు, డా.పి.జి.రెడ్డి,డా.రవి కుమార్,డా.ఎం శంకర్ డా సంతోష్ కుమార్ యుద్ధ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు.వారు మాట్లాడుతూ దేశ సమగ్రత,సార్వభౌమత్వం పరిరక్షణలో భారత సైనికుల పాత్ర అమోఘమని కొనియాడారు.వీర జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా,ఆ త్యాగాలకు తగిన పౌరులుగా మెలగడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఏ.రాజు, డా.ఓం ప్రకాష్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.కార్యక్రమంలో భాగంగా జాతీయ గీతం ఆలపించడం,వీర జవాన్లకు రెండు నిమిషాల మౌనం పాటించడం,దేశభక్తి ప్రతిజ్ఞ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు దేశ రక్షణకు అంకితమైన భారత సైనికుల త్యాగాలను ఎల్లప్పుడు స్మరించుకుంటూ,దేశ సేవే పరమ ధ్యేయంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.

# రెబ్బెనలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు




ప్రజాపక్షం / రెబ్బెన:రెబ్బెన మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉందని ఎస్ఐ వెం కటకృష్ణ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పార్టీ గుర్తుల ను ప్రచారం చేయకూడదని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూ రంలో ఉన్న దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవడం ప్రతి అభ్యర్థి బాధ్యత అని స్పష్టం చేశారు.

# వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు



ప్రజాపక్షం /కాగజ్‌నగర్ :ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కోరారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి 26 మంది హాజరయ్యారు. వారిలో 8 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. గత మంగళవారం నిర్వహించిన శిబిరంలో ఎంపికైన 14 మందిని ఆపరేషన్ నిమిత్తం సొసైటీ ఖర్చులతో బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. వీరికి రవాణా, భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు అధైర్య పడవద్దని, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఆపరేషన్ చేయించుకొని లబ్ధి పొందిన వారు మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో గోపి, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 18న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :నస్పూర్ లోని మనోరంజన్ సముదాయం ప్రాంగణంలో ఈనెల 18న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం ఎస్. అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో జరగనున్న ఈ శిబిరంలో బిపి, షుగర్, నడుము, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక రోగాలపై ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓడినా మాట తప్పని సర్పంచ్ అభ్యర్థి



ప్రజాపక్షం /కౌటాల:సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఓ అభ్యర్థి తన హామీని నెరవేర్చారు. కౌటాల మండలంలోని కనికి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి బండి విజయలక్ష్మి తాను గెలిస్తే హనుమాన్ ఆలయం వద్ద బోరు వేయిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఫలితాల్లో ఆమె ఓటమి చెందారు. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా కార్యకర్తలు తమ సొంత డబ్బులు జమ చేసి ఆమె పేరు మీద బోరు వేయించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా మాట తప్పకుండా బోరు వేయించిన సర్పంచ్ అభ్యర్థి బండి విజయలక్ష్మి ని, ఆమెకు సహకరించిన కార్యకర్తలను గ్రామస్తులు అభినందించారు.

## నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్‌లకు ఘన సన్మానం



ప్రజాపక్షం/లోకేశ్వరం:లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచిగా గెలుపొందిన దడిగే జయలలిత భోజన్న, బాగాపూర్ సర్పంచ్‌పద శ్రీ వేద లకు కిష్టాపూర్ దోమల భోజన్న కనకాపూర్ సిందే సునీల్ లకు ఎమ్మెల్యే పవార్ రామారావు ప టేల్ నివాసం వద్ద ఆయా గ్రామాల నుండి వచ్చిన నూతన సర్పంచులకు ఘన సన్మానం చేయడం జరిగింది కలవడం జరిగింది. ఎమ్మెల్యేమాట్లాడుతూగ్రామంలోనిసమస్యలకునిధులను సమకూర్చి పలు అభివృద్ధిపనులుపూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిం ది.

## పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

ప్రజాపక్షం/తానూర్ :తానూర్ మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో బుధవారం జరగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని తరలించారు.స్థానిక జెడ్‌పిఎస్‌ఎస్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఎంపిడిఒ శ్రీధర్,తాసిల్దార్ మహేందర్ నాథ్,అధికారుల సమక్షంలో పంచాయతీల వారీగా ఆర్‌ఒలు 29, పిఒలు 248,ఎపిఒ266,అబ్జర్వర్లు 10,రూట్ ఆఫీసర్లు 7,జోనల్ అధికారులు 2,ఎన్నికల అధికారులకు కేటాయించిన రూట్లు ప్రకారం ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద రాష్ట్ర ఎన్నికల పరిశీలిన అధికారిని,అయిషా మస్రాత్ ఖన్నం, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించి,ఎన్నికల అధికారులకు,పలు సలహాలు సూచనలు,అందించారు.

## రోడ్డు మరమ్మతులు

ప్రజాపక్షం/లోకేశ్వరం:లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని అయ్యప్ప సన్నిధానం స్వాములు అందరూ కలిసి రాజుర నుండి బాగా పూర్ ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కాగా మొరం పోయింది గుంతలను పూడ్చి వేశారు.గుంతలను పూడ్చడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతాం

బిఆర్ఎస్ నాయకుడు షేక్ జావీద్ బాబా



ప్రజాపక్షం/ఎడపల్లి:ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజా తీర్పును గౌరవిస్తూ గ్రామాభివృద్ధి కోసం నూతన పాలకవర్గానికి పూర్తి సహకారం అందిస్తామని బిఆర్ఎస్ నాయకుడు షేక్ జావిద్ బాబా అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి మద్దతుతో విజయం సాధించిన నూతన సర్పంచ్ కందగట్ల రాంచందర్, వార్డు సభ్యుల గౌరవార్థం ఆయన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూరి గంగాధర్, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను షేక్ జావిద్ బాబా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ గెలిచిన వారిని సాదరంగా ఆహ్వానించి గౌరవించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ.. సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ తరఫున పోటీ చేసిన జావిద్ బాబా గెలుపు కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఓటమిని హుందాగా స్వీకరించి, గెలిచిన అభ్యర్థిని అభినందించడానికి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఆయన సంస్కారానికి నిదర్శనమని కొనియాడారు. అనంతరం షేక్ జావీద్ బాబా మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓడిపోయినా బాధపడకుండా ప్రజా సేవలో ముందుంటానని, గ్రామాభివృద్ధి విషయంలో నూతన పాలకవర్గానికి మా మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, లాయక్, గంగాధర్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం



ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ నాగ లింగేశ్వర శివాలయ అభివృద్ధిలో భాగంగా మంగళవారం ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ ఆధ్యాత్మిక వికాసానికి చిహ్నమైన నాగ లింగేశ్వర స్వామి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. ప్రహరీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి కావడానికి గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఆలయం మరింత సుందరంగా తీర్చిదిద్దబడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, దాసరి గంగాధర్, లక్ష్మీ నర్సయ్య గౌడ్, నాగనాథ్, ఎలక్ట్రిషన్ గంగాధర్, మహేష్, బిక్షపతి, రామచందర్, బోయి గంగాధర్, గుండ్ల నవీన్, మేస్త్రీ నాగనాథ్ గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# స్వప్న హాస్పిటల్‌లో అయ్యప్ప మహా పడిపూజ



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న హాస్పిటల్ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో పులకించింది.వేద పండితులు శ్రీమన్ చక్రవర్తుల తేజ అచార్యుల ఆధ్వర్యంలో,డాక్టర్ నాలం స్వప్న శశికాంత్ దంపతులు అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజను నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి,వివిధ రకాల పూలతో స్వామివారిని కన్నుల పండుగగా అలంకరించారు.ఈ పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులు ఆలపించిన భక్తి గీతాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ,అయ్యప్ప మాల అంటేనే కఠినమైన దీక్ష అని,అటువంటిది మాలాధారణ చేయకుండానే డాక్టర్ శశికాంత్ అయ్యప్ప పడిపూజ చేయడం ఎంతో హర్షనీయమన్నారు.ఆ స్వామివారి కృప ఎల్లప్పుడు డాక్టర్ శశికాంత్ కుటుంబంపై ఉండాలని వారు ఆకాంక్షించారు.ఇదిలా ఉండగా,కర్నాల్ శ్రీ ధర్మశాస్త ఆలయం నుండి పంపినటువంటి పవిత్ర ప్రసాదాన్ని డాక్టర్ నాలం స్వప్న శశికాంత్ దంపులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు శెనిగారపు చిన్నయ్య,నవయుగ మూర్తితో పాటు అయ్యప్ప స్వామి భక్తులు,డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన నిర్మల్ బ్లూ కోల్ట్ సిబ్బంది

మానవత్వం,అప్రమత్తత చూపిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్‌పి జానకి షర్మిల



ప్రజాపక్షం/లోకేశ్వరం:సకాలంలో స్పందించిన నిర్మల్ జిల్లా పోలీస్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది.ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారు.లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లీ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నట్లుగా హవర్గ గ్రామస్తుల నుండి పోలీసులకు సమాచారం అందింది.విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది ఈ సమాచారానికి వెంటనే స్పందించి,సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు.వారు రెస్క్యూ చేసి సకాలంతో ఆ వ్యక్తిని రక్షించారు.అనంతరం,పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి,సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అవసరమైన సహాయ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్,బ్లూ కోల్ట్ సిబ్బంది చూపిన అప్రమత్తత,మానవత్వాన్ని అభినందించారు.భవిష్యత్తులో కూడా ప్రజలు భద్రత కోసం ఇలాగే అంకిత భావంతో పనిచేయాలని వారికి సూచించారు.

## మున్సిపల్ డిఇకి వినతి పత్రం

ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని మున్సిపాలిటీలోని వార్డ్ నెంబర్ 10,23 లో బోర్లు చెడిపోవడం డ్రైనేజ్ తీయకపోవడం గత 20 రోజుల నుండి ఎన్నిసార్లు ఇచ్చిన ఎవరు అధికారులు పట్టించు కోవడం లేదు మున్సిపాలిటీ డి.ఈ కి ఎన్నిసార్లు ఇచ్చిన పట్టించుకోవడం లేదు దయచేసి ప్రజలు ఇబ్బందులు త్వరలో పార్కారం చేయాలని చెప్పడం జరిగింది.వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర తోటరాము వినతిప్రతం సమర్పించారు.

## నూతన సర్పంచ్‌లకు మాజీ ఎమ్మెల్యే సన్మానం

ప్రజాపక్షం/బైంసా:ముధోల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులు బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుంది తప్పకుండా గ్రామాలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దామని చెప్పడం జరిగింది.

## బాధిత కుటుంబాలను ఫొటోగ్రాఫర్‌ల పరామర్శ

ప్రజాపక్షం/ఖానాపూర్ :నిర్మల్ జిల్లా కడెం మండలంలోని దర్మాజీపేట గ్రామానికి చెందిన రొడ్డ చందు గత అక్టోబర్ నెల 1న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శ్రీ విరూపాక్ష ప్రీ వెడ్డింగ్ స్టూడియో మెంట్రాజ్‌పల్లి,చిత్రవర్ణంపీ వెడ్డింగ్ స్టూడియో కమలాపూర్,జిల్లా తోటి ఫోటో గ్రాఫర్‌లు మంగళవారం దర్మాజీపేటలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఫోటో గ్రాఫర్‌ల ఆధ్వర్యంలో తమవంతు ఆర్థిక సహాయంగా 34,100 రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు.ఫోటో గ్రాఫర్ రొడ్డ చందు మరణం తీవ్రంగా బాధించిందని బాధిత కుటుంబానికి ఫోటో గ్రాఫర్ ల యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు.కడెం మండలానికి చెందిన ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల రాజు కు గత నెల 21న రోడ్డు ప్రమాదంలో గాయలవ్వగా బాధితున్ని మంగళవారం రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంఘం సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ సంఘం జిల్లా అధ్యక్షుడు సగ్గం వంశీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసారపు నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస కృష్ణ స్వామి,అయిట్ల ప్రవీణ్,ఉపాధ్యక్షుడు పెద్ది నర్సయ్య, వినీత్,గుగ్గిళ్ల ఎల్లయ్య,మధిరే సతీష్,సల్ల సతీష్,మధుకర్‌పాల్గొన్నారు.

# సేవలే పరమావధిగా పనిచేయాలి..

రాంపూర్,టెంబురేణి సర్పంచులకు మాజీ జెడ్‌పి చైర్‌పర్సన్ శోభారాణి సూచన



ప్రజాపక్షం/నిర్మల్/సర్సాపూర్(జి) :ప్రజలు ఎంతో నమ్మకంతో అప్పగించిన అధికార పీఠాన్ని చేపడుతున్న సర్పంచులు నిజాయితీగా ప్రజలకు సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వి.శోభారాణి,నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ దంపతులు అన్నారు.మంగళవారం నాడు వారు సర్సాపూర్(జి) మండలంలోని రాంపూర్ సర్పంచ్‌గా ఎన్నికైన చిన్నోళ్ల విజయలక్ష్మి ప్రవీణ్ దంపతులను,టెంబురేణి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన నిమ్మల లలిత శ్రీధర్ రెడ్డి దంపతులను,ఆయా గ్రామాల వార్డు సభ్యులను శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శోభారాణి,సత్యనారాయణ గౌడ్ దంపులు మాట్లాడుతూ,కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి,క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు.అభివృద్ధి,సంక్షేమ రంగాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజల మనసులు దోచుకోవాలని కోరారు.అలాగే,పార్టీలకతీతంగా కేవలం అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మనాభ గౌడ్,ఎం.శంకర్,రమణ గౌడ్ నారాయణ,మాజీ సర్పంచ్ గంగారామ్,రాంపూర్ ఉప సర్పంచ్ కమ్రొద్దీన్ తో పాటు రెండు గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు అంకిత భావంతో ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశలో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు మంగళవారం రోజు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రజల సమస్యలు సర్పంచ్ లు వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ విజయవంతంగా పూర్తి అయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా జరుగుతుందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రేపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. అంతకుముందు గ్రామాల వారీగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకే లు ఇస్తూ, స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలం లోని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 17 పంచాయతీలకు ఎలక్షన్స్ జరగనున్నాయి. వాజేడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు మంగళవారం 17 పంచాయతీలకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సిబ్బంది పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. 152 పోలింగ్ బూత్లను అధికారులు సిద్ధం చేశారు. 17 గ్రామ పంచాయతీలకు 152 వార్డులో గాను 33 ఏకగ్రీవమయ్యాయి. 17 సర్పంచ్ స్థానాలకు 52 మంది, 119 వార్డు లకు 300 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన పిఓలు, వివోలు పోలింగ్ సామాగ్రి తీసుకొని వారి కేటాయించిన వాహనాల్లో బయలుదేరారు. ఎలక్షన్ డ్యూటీ పడటంతో చంటి పిల్లల తో బయల్దేరి ఎలక్షన్ డ్యూటీకి హాజరయ్యారు. మండలంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్ జరగనుండగా మధ్యాహ్నం రెండు గంటల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి గెలిచిన అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.

## సర్పంచుల గెలుపులో సంక్షేమ పథకాలదే కీలక పాత్ర



**ప్రజాపక్షం /సంగెం:** గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నూతన సర్పంచులకు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగెం మండలానికి చెందిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిని, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయుబ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేనుసన్మానించారు.

### సంక్షేమ పథకాలే విజయ సోపానాలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలోకి వెళ్లడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గెలిచిన సర్పంచులు అహర్నిశలు ప్రజా సేవలో నిమగ్నం కావాలని, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు.

### ఎమ్మెల్యేను కలిసిన వారిలో..

సంగెం మండలంతో పాటు వివిధ గ్రామాల నుండి గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ముఖ్యులు గొల్లపల్లి కన్నబోయిన సంధ్యస్వామి, కృష్ణానగర్ గోపతి రవళి రవి యాదవ్, మొండ్రాయి గూడ స్వరూప, ముమ్మిడివరం శ్రీ నల్లం వీరస్వామి, తీగరాజు పల్లి శ్రీ కరజుగుత్త గోపాల్, వెంకటాపూర్ శ్రీ తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, వి ఆర్ ఎన్ తండా బానోతు వెన్నెల అవినాష్, వంజరపల్లి శ్రీ మోర్తాల చందర్‌రావు (ఉపసర్పంచ్) పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపోటములు సహజం

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/దుబ్బాక:** ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచిన ఓడిన ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున విజయం సాధించిన సర్పంచులకు దుబ్బాకలో ఆత్మీత సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా విజయం సాధించిన సర్పంచులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో పరిధిలోని 141 గ్రామ పంచాయతీలకు 84గ్రామ పంచాయతీల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలుపు ప్రజల్లో గులాబీ పార్టీకున్న ఆదరణకు నిదర్శనమన్నారు. అభివృద్ధి వైపు దృష్టి పెట్టాలని గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. కొత్త సర్పంచ్‌లు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిను కలువడానికి దుబ్బాకకురావడంతో పండగ వాతావరణం నెలకొంది.

## నేడే మూడవ విడత పోలింగ్.. సామాగ్రితో సిబ్బంది



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్, కొహెడ, అక్కన్నపేట మండలాల్లో జరగనున్న మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధమయినట్లు ఎన్నికల అధికారులు హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి అసిస్టెంట్ డిస్ట్రబూటర్స్ ఎన్నికల అధారిటి ఎంపిడివో మరియు తహశీల్దార్ లక్ష్మ రెడ్డి సమక్షంలో సామాగ్రిని సిబ్బందికి కేటాయించారు. సామాగ్రీని సరిచూసుకుని సిబ్బంది కి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వారికి ప్రత్యేకంగా కేలాయించిన వాహనాలల్లో తరలి వెల్లారు.తహశీల్దార్ సమక్షంలో స్టేజీ 216 మంది రిటర్నింగ్ అధికారులు, 126 మంది, ప్రోసిడింగ్ అధికారులు126 మంది 368 మంది ఇతరులను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మూడు మండలాలకు కలిసి 82గ్రామ పంచాయితీలు ఉండగా 11 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగ 71 గ్రామ పంచాయితీలకు నేడు ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ జరగుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పాలంపేట ఉప సర్పంచ్‌గా చింతం ప్రకాష్



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల పోరులో మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప పాలంపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా చింతం ప్రకాష్ ఎంపికయ్యారు పాలంపేట గ్రామ వార్డులు 10 కాగా వాటిలో మూడు వార్డులు కాంగ్రెస్ కైవాసం చేసుకుంది. మిగతా ఏడు వార్డులు టిఆర్ఎస్ కైవాసం చేసుకుంది. 8వ వార్డు మెంబర్ గా చింతం ప్రకాష్ గెలుపొందారు. పోరులో టిఆర్ఎస్ ఏడు అభ్యర్థులు గెలుపొందడంతో అభ్యర్థులుగా చింతం ప్రకాష్ ను ఉపసర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం రోజు చింతం ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అయిన చల్లగొండ రాజును సర్పంచ్ గా తనను ఉప సర్పంచ్ గా ఎంపిక చేసిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు మల్కా రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాలంపేట గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పంచాయతీ పాలకవర్గం సమిష్టితో ముందుండి పనిచేస్తానని అన్నారు.

## బచ్చన్నపేట సర్పంచ్‌గా ఆల్వాల నర్సింగరావు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయతీ రెండో విడుత ఎన్నికలలో జనగామ జిల్లా బచ్చన్నపేట మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టి బలపరిచిన అల్వాల నర్సింగరావు గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధి పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత విజయం కాదని బచ్చన్నపేట గ్రామ ప్రజల విజయమని గ్రామాభివృద్ధి ప్రగతి పథంలో నడిపించి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** జిల్లాలో మూడో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సామాగ్రితో మంగళవారం సిబ్బంది గ్రామాలకు చేరుకున్నారు. పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా నిర్వహించేందుకు మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో మండల ఎన్నికల అధికారి, ఎంపీడీఓ వెంకటలక్ష్మ మ్మ, తహశీల్దార్ కమలాద్రి సహకారంతో గ్రామాలలో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని 37 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 34 గ్రామాలలో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు బుధవారం ఎన్నికలు జరిపేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి మండల రిటర్నింగ్ అధికారి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల వేళ గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగగా భోజన విరామం తరువాత 2గంటల నుంచి ఓట్ల లెక్కింపుతో భవితవ్యం తేలనుంది.

## పొన్నాల సర్పంచ్ వెంకటయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** పొన్నాల గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన అమ్ముల వెంకటయ్యను మంగళవారం సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర రియల్ ఎస్టేట్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. వారు మాట్లాడుతూ మా రియల్ ఎస్టేట్ సంఘం సభ్యుడు అమ్ముల వెంకటయ్య పొన్నాల గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. సంఘం అధ్యక్షుడు ఉపేందర్,ఆకుల రాజు,మల్లికార్జున్,గణేశ్,కృష్ణ,యాదవ రెడ్డి,నరసింహారెడ్డి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.